# జమీన్‌రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 59 సంచిక: 41
14-10-1988
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు
మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి


# మధ్యంతరఎన్నికలకు సిద్ధమౌతున్నారు

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు బుర్రలో ఏదో పుడుగుదొలుస్తూంది; ఆలోచనాసాగర మథనం జరుగుతూంది. అందులోనుంచి మరొక గాలేపు పథకం పుట్టుకొస్తే ఎవరికి బాధలేదు-కొన్నిరోజుల

## హైదరాబాదు వృత్తాంతం

పాటు ఆరుకోట్ల ఆంధ్రులూ చెప్పుకొని నవ్వుకోడానికి పనికివస్తుంది. కాని ఇప్పుడు రాబోయేది అటువంటిదిగా కన్పడడంలేదు. పెద్ద రాజకీయ పథకమే పురుడుపోసుకునేట్లుంది.

గతవారంరోజులుగా ఆయన మధ్యంతర ఎన్నికలనే పదాన్ని మంత్రంవలె జపిస్తున్నారు. అలవాటులో పొరపాటుగా దానినీ కేంద్రం కుట్ర అని అంటున్నప్పటికీ ఆ ఆలోచన ఆయనలోనే కల్గుతూందని పరిశీలకుల భావన. మొన్నగండిపేటలో జరిగిన తెలుగుదేశం విస్తృత సమావేశంలో ఈ ప్రస్తావన వచ్చింది. అనుకోకుండా ఏర్పాటైన సమావేశం ఇది. ఎమ్మెల్యేలు, మంత్రులాధ్యక్షులు, బ్యాంకుచేర్మెన్లు, జి. ప్ర. వ. అధ్యక్షులు వగైరావగైరాలందర్నీ ఆఘమేఘాలమీద రాజధానిలోవచ్చి వాలమని తంతిసందేశమిచ్చి మరీ పిలిపించారు. తీరా అక్కడికిపోతే అంతా ఎన్నికలవాతావరణం సాక్షాత్కరించింది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిపితే ఎట్లావుంటుంది అని చంద్రబాబు యథాలాపంగా పలువురితో ప్రస్తావించినట్లు తెలిసింది. దానికి ప్రతిస్పందించిన ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాలలో ఇప్పటికైనా ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమం చేపట్టకుంటే గడ్డెక్కలేమనే భావాన్ని వ్యక్తంచేశారు.

అసలు ఇప్పుడు మధ్యంతర ఎన్నికల ప్రస్తావన ఎందుకు వచ్చింది? ఎన్టీఆర్ చెప్పడం- రాజీవ్‌గాంధి ప్రజలలో తన ఆదరణ తగ్గకముందే, ప్రతిపక్షాలు ఏకం కాకముందే హఠాత్తుగా పార్లమెంట్‌కు ఎన్నికలు ప్రకటించనున్నారు అని! శివశంకర్ దాన్ని త్రిప్పికొట్టి ఎన్టీఆరే శాసనసభకు మధ్యంతర ఎన్నికలు నిర్వహించనున్నా రంటున్నారు. ఇద్దరిలో ఎవరిది నిజమో ఆ పరమాత్ముడికే తెలియాలి!

ప్రత్తిపాడు, తిరుపతి స్థానాలలో తెలుగుదేశం పరిస్థితి ఆశాజనకంగా లేదని ఇంటలిజన్స్ వర్గాలు నివేదించాయని; అక్కడ ఓటమిఎదురైతే జాతీయస్థాయిలో తన పరపతి క్షీణించడంతోపాటు వాటి ప్రభావం రానున్న సాధారణ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తమయ్యే ప్రమాదముందని; అందువల్ల వాటిని వాయిదావేయించి, అసలు ఎన్నికలే జరిపేస్తే ప్రజలు తలదెలుసుకునేలోగా పబ్బం గడిచిపోతుందని ఎన్టీఆర్ భావిస్తున్నట్లు కొందరు చెప్తున్నారు. దీనికి అనుగుణంగానే రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవంబరు తుఫానెలకాబట్టి, తిరుపతి ఎన్నికను జనవరికి వాయిదావేయాలని ఎన్నికల కమీషన్‌ను కోరారు. అంతే ఎన్టీ రామారావు తాను చెప్పకుండా తన అధికారిచేత చెప్పించారన్నమాట. (ముఖ్యమంత్రి వత్తిడిచేయ్యపోతే, ప్రధాన కార్యదర్శికి ఇరవైఏళ్ళ వాతావరణ చరిత్రను సేకరించి సమర్పించాల్సినంత అగత్యమేముంది?

పార్లమెంట్‌కు మధ్యంతర ఎన్నికలు జరిగితే ఎన్టీఆర్ స్వయంగా పోటీ చేస్తాడని

## రాజీవ్‌గాంధీపై సాకుబెట్టి రాష్ట్రంలో ఎన్నికల వేడిని రేకెత్తిస్తున్నారు! మహబూబ్‌నగర్‌నుంచిపార్లమెంట్‌కు పోటీ చేయాలని ఎన్టీఆర్ సంకల్పం?

ఒకవార్త. తెలంగాణాలో తెలుగుదేశం పలుకుబడి బాగావుంది కాబట్టి, మహబూబ్‌నగర్‌జిల్లానుంచి పోటీ చేయడం మంచిదని కొందరు సంహా ఇచ్చారట. ఆ జిల్లాలో మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు స్థానాలున్నాయి. అయితే రాష్ట్రవ్యాప్త పరిశీలన తర్వాత మరేదైనా స్థానం మెరుగ్గా తోస్తే అక్కడకు తరలిపోయే అవకాశం వుంటుంది.

పార్లమెంట్‌కు మధ్యంతర ఎన్నికలు జరుగుతాయనే భయం ఎన్టీఆర్‌లో ఎందుకు కల్గిందో, ఎట్లా కల్గిందో తెలియదుకాని, కాంగ్రెస్‌వారుమాత్రం ఇప్పట్లో అటువంటిదేదీ వుండదనే నమ్మకంగా చెప్తు

—కొరవ 7వ పేజీలో


స్వాతివాన లేత ఎండలో దొరల సురాపానీయపు మనోహ్లాదం
సింహపురీయులకు చేరువచేయను విచ్చేస్తూంది స్వాతి బార్!

స్వాతి రెస్టారెంట్‌లో కమ్మని వంటలు రుచిచూశారు; స్వాతి ఐస్‌క్రీమ్స్‌లో చల్లటి పానీయం మధురిమగన్నారు; స్వాతి హాట్‌ఫుడ్స్‌లో గరం గరం పదార్థాల తీరు కనుగొన్నారు;
ఇప్పుడు స్వాతి బార్‌లో మధుపానీయంలోని మనోల్లాసాన్ని మనసారా అనుభవించండి!

*20-10-1988 తేది ఉదయం 10-30 గంటలకు*

విజయ దశమి పర్వదినాన

శుభ ప్రారంభం

ప్రారంభకులు: శ్రీ ఆనం రామనారాయణరెడ్డి ఎం. ఎల్. ఎ.

స్వాతి బార్ అండ్ రెస్టారెంట్ (ఏసి)

మద్రాసు బస్టాండు దగ్గర : నెల్లూరు - 524 001

స్వాతి రెస్టారెంట్ A/c.
వెజిటేరియన్ & నాన్‌వెజిటేరియన్

స్వాతి హాట్ ఫుడ్స్
వెజిటేరియన్, కాఫీ-భోజనశాల

స్వాతి కూల్‌డ్రింక్స్
ఐస్‌క్రీమ్

